ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రజా సేవలు - ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవలు – శ్రీ పి. శ్రీనివాసులు, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి యువజనాభివృద్ధి పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ - తేది 01.02.2019 నుండి 21.02.2019 (21 రోజులు) గల కాలము తప్పనిసరి నిరీక్షణగా పరిగణించడమైనది - ఉత్తర్వులు – జారీ.

సాధారణ పరిపాలన (అ. గో. - ఎఫ్) శాఖ

జీ.ఓ. ఆర్ టి సంఖ్య:559 తేదీ:12.03.2019

పరిశీలించండి:-

1. జి.ఓ.ఆర్ టి సంఖ్య:2595, సాధారణ పరిపాలన (అ.గో.- ఎఫ్) శాఖ, తేదీ:11.12.2018.
2. ఓ.ఓ.ఆర్ టి సంఖ్య:10, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ (ఓ.పి) శాఖ, తేదీ:30.01.2019.
3. శ్రీ పి. శ్రీనివాసులు, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి గారి జాయినింగ్ రిపోర్ట్ తేది 01.02.2019.
4. రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ వారి ఇ-ఫైల్ సంఖ్య TRB01-OPE/20/2019-OP, తేది 11.02.2019.
5. జి.ఓ.ఆర్ టి సంఖ్య:401, సాధారణ పరిపాలన (అ.గో.- ఎఫ్) శాఖ, తేదీ:22.02.2019.
6. ఓ.ఓ.ఆర్ టి సంఖ్య:31, యువజనాభివృద్ధి పర్యాటక మరియు సాంస్కృతిక (ఓ.పి) శాఖ, తేదీ:27.02.2019.
7. శ్రీ పి. శ్రీనివాసులు, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి గారి దరఖాస్తు తేది 28.02.2019.

-0-

ఉత్తర్వులు:

శ్రీ పి. శ్రీనివాసులు, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ గారు పై ఒకటవ నిర్దేశం లో రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖకు బదిలీ అయిన దరిమిలా 2 వ నిర్దేశం లో తేదీ:31.01.2019 సాయంత్రమున పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలో విధుల నుండి విడుదలైనారు.

2. శ్రీ పి. శ్రీనివాసులు, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి గారిని రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ వారు తదనుగుణంగా తమ శాఖలో విధులలో చేర్చుకొనకుండా, ఈ బదిలీ ఉతర్వులను రద్దు చేయవలసినదిగా పై 4 వ నిర్దేశంలో కోరినారు. పర్యవసానముగా, పై ఒకటవ నిర్దేశం లోని ఉతర్వులను పాక్షికంగా మార్పు చేయుచూ శ్రీ పి. శ్రీనివాసులు, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ గారు యువజనాభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖకు పై 5 వ నిర్దేశంలో బదిలీ అయినారు.

3. తదనుగుణంగా పై 6 వ నిర్దేశంలో యువజనాభివృద్ధి పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ వారు శ్రీ పి. శ్రీనివాసులు, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి గారిని తమ శాఖలో తేదీ:22.02.2019 ఉదయమున విధులలో చేర్చుకొనినారు.

4. శ్రీ పి. శ్రీనివాసులు, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి, యువజనాభివృద్ధి పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ గారు తాను పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలో విధుల నుండి విడుదలైన తేది నుండి యువజనాభివృద్ధి పర్యాటక మరియు సాంస్కృతిక శాఖలో విధులలో చేరిన తేది వరకు గల మధ్య కాలము అనగా 01.02.2019 నుండి 21.02.2019 (21 రోజులు) గల కాలము తప్పనిసరి నిరీక్షణగా పరిగణించ వలసినది గా కోరుచూ పై 7 వ నిర్దేశంలో దరఖాస్తు సమర్పించినారు.

5. ప్రభుత్వం సదరు విషయమును క్షుణ్ణంగా పరిశీలించిన మీదట శ్రీ పి. శ్రీనివాసులు, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి, యువజనాభివృద్ధి పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ గారు విధులలో లేని 01.02.2019 నుండి 21.02.2019 (21 రోజులు) గల కాలమును ఎఫ్.ఆర్. 9(6)(b) ప్రకారము తప్పనిసరి నిరీక్షణగా పరిగణించుచూ ఇందుమూలంగా ఉతర్వులు జారీ చేయడమైనది.

6. పై ఉత్తర్వులకు అనుగుణంగా యువజనాభివృద్ధి పర్యాటక మరియు సాంస్కృతిక (కా.ని.) శాఖ తగు చర్యలు తీసుకొనగలరు.

7. ఈ ఉత్తర్వులకు ఆర్థిక శాఖ వారి సమ్మతి అవసరము లేదు.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

శ్రీ పి. శ్రీనివాసులు, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి,
యువజనాభివృద్ధి పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ.
యువజనాభివృద్ధి పర్యాటక మరియు సాంస్కృతిక (ఓ.పి) శాఖ.
ఉప చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, సచివాలయము శాఖ, వెలగపూడి వారికి.
ఎస్.ఎఫ్./ ఎస్.సి.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి (ఎస్.సి).